GOVERNMENT DEREE COLLEGE FOR WOMEN
PULIVENDULA-516391, YSR KADAPA.DT

# *PAPER CLIPPINGS*


*OF*

*ACADEMIC ACTIVITIES*

*2024-2025*

07 Feb 2025 - Page 6

## ప్రథమ చికిత్స పై సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభ కార్యక్రమం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : మహిళా డిగ్రీ కళాశాలలో ప్రథమ చికిత్స పై సర్టిఫికెట్ కోర్సు జువాలజీ డిపార్ట్మెంట్ హెచ్. ఓ. డి డాక్టర్. యు.శ్రీనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడడానికి, అనారోగ్యాన్ని, చిన్న గాయాలను, సాధారణ శరీర రుగ్మతలను నిపుణుల వైద్యము అందే వరకు తాత్కాలికంగా చేసే వైద్య విధానమని తెలియజేశారు. డాక్టర్.సి.బాలనారాయణ మాట్లాడుతూ ప్రథమ చికిత్స వలన ప్రాణాలు కాపాడి రోగికి ధైర్యం అందించాలని, ప్రథమ చికిత్స విధానం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని తెలియచేశారు. కోర్స్ కన్వీనర్ డాక్టర్.యు.శ్రీనిత మాట్లాడుతూ ప్రాణాన్ని నిలవడం, కట్టుకట్టడం, రక్తం పోకుండా ఆపడం, ఊపిరి ఆడడం కష్టముగా ఉన్నప్పుడు కృత్రిమ శ్వాస ఇవ్వడం, ఉన్న గాయాన్ని ఎక్కువ కాకుండా చూడడం, బాధ నుండి బయటపడడానికి సహాయము చేయడం, ప్రథమ చికిత్స అవసరం ఉన్న పరిస్థితులు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సమయంలో,వ్యక్తి మంటలలో చిక్కుకున్నప్పుడు, పాము కాటుకు గురైనప్పుడు, రక్తం ఎక్కువ పోతున్న సమయంలో, వ్యక్తి ఉరి వేసుకొనే ప్రయత్నంలో ఆయాస పడుతున్నప్పుడు ప్రథమ చికిత్స చాలా అవసరం కనుక ఈ కోర్సు ప్రారంభించడం జరిగింది. జంతు శాస్త్ర అధ్యాపకుడు జనార్ధన మాట్లాడుతూ కృత్రిమ శ్వాస పద్ధతి ద్వారా శ్వాస అందేటట్లు చేయాలి వెంటనే వైద్యుని దగ్గరకు మానవుని తీసుకెళ్లి తగిన చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు పాల్గొన్నారు.

05 Jul 2024 - Page 10

## ప్రభుత్వ మహిళా కళాశాలలో అల్లూరి సీతారామరాజు జయంతి




పులివెందుల, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్–1 ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి నిర్వహించారు. ప్రిన్సిపల్ డా. బి. శ్రీనివాసులు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర చరిత్రలో ఒక మహాశక్తి కలవాడు.ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యయనం అని వివరించాడు. వైస్ ప్రిన్సిపల్ ఎల్ .సుధీర మాట్లాడుతూ మన్యం వాసులు తమ హక్కుల కోసం పోరాటంలో వారికి మనోధైర్యం నింపాడని దురా అలవాట్లు దూరం చేసుకోవడానికి ప్రోత్సహించాడని వివరించారు. డాక్టర్. సి . బాలనారాయణ మాట్లాడుతూ శ్రీ రామరాజు చరిత్రను వివరించాడు. ఎన్.ఎస్.ఎస్ పిఓ డాక్టర్ యు. శ్రీనిత మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు వంటి అంకుటిత సాహసము, త్యాగదీక్ష ,ఏక్రాగ్రత మనము అలవర్చుకోవాలని వివరించారు. డాక్టర్ ఎస్. సుగుణ, డాక్టర్ .కె. విజయలక్ష్మి, ఇతర అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

13 Jul 2024 - Page 2

## మాదకద్రవ్యాలు, పర్యావరణంపై అవగాహన సదస్సు



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ మహిళా డిగ్రీ కళాశాల పులివెందుల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ అండ్ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించారు. డి.ఎస్.పి వినోద్ కుమార్ మాదక పదార్థాల వినియోగంతో నష్టపోతారని, వాటిని వినియోగించి జీవితాలను బుగ్గిపాలు చేసుకోవద్దని,బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. కళాశాలలో సి.ఐ.మోహనకుమార్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్. బి.శ్రీనివాసులు, డాక్టర్. సి.బాలనారాయణ, ఎన్.ఎస్.ఎస్ పి.ఒ డాక్టర్.యు.శ్రీనిత, డాక్టర్. ఎస్. సుగుణ, డాక్టర్.కె.విజయలక్ష్మి, ఓబుల పతి, హైమవతి, లిఖిత, వాణి, గంగిరెడ్డి,రెడ్డమ్మ, మహేంద్రనాథ్‌రెడ్డి, గౌతమి పాల్గొన్నారు.

పులివెందుల టౌన్ : స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సైన్స్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ యు.శ్రీనిత ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ విజ్ఞాన దినోత్సవ వేడుకల శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డాక్టర్ ఎల్.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తొలిసారి భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని పొందిన ఘనత సర్ సి.వి.రామన్‌కు దక్కిందన్నారు. పరిశోధనలు చేసి సమాజానికి అవసరమైన వాటిని కనుగొనడం ఎంతో అవసరమన్నారు. వీటి కొరకు విద్యార్థులకు ప్రభుత్వం స్కాలర్ షిప్‌లను ఇచ్చి ప్రోత్సహిస్తుందన్నారు. ఉపన్యాస, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్. సుధీర, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. జేఎన్‌టీయూ ప్రొఫెసర్లు అపర్ణ, మునిలావణ్యలు హాజరై ప్రాజెక్టులను పరిశీలించారు. స్థానిక ఉర్దూ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. అకడమిక్ కో ఆర్డినేటర్ మురళిధర్‌రావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.